క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఇందల్‌వాయి: ఇందల్‌వాయి పీఏసీఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గడ్డం గంగారెడ్డి, చందర్‌నాయక్, మోత్కూరి నవీన్‌గౌడ్, పాల్త్య మారుతి, సుధాకర్, కుమ్మరి గంగాధర్ ఉన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను విమర్శించడం తగదు



ఖలీల్‌వాడి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను బీజేపీ నేతలు విమర్శించడం తగదని, వారికి ఆ హక్కు లేదని బీఆర్‌ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, జెడ్పీటీసీ సుమలత అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాజిరెడ్డి గోవర్ధన్ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేవారని తెలిపారు. ఎంపీ అర్వింద్ నిజామాబాద్ జిల్లాలో చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందన్నారు. నాయకులు రమేష్ నాయక్, మధుకర్‌రావు, నరేష్‌నాయక్, హన్మంత్‌రెడ్డి, ప్రేమ్‌దాస్‌నాయక్, కుంచాల రాజు, తదితరులు ఉన్నారు.

సీఐ, ఎస్సైలకు సన్మానం



ఖలీల్‌వాడి: నాగారంలోని పోలీస్ కార్యాలయంలో నార్త్ సీఐ సతీష్, ఎస్సై అశోక్‌ను ఆదివారం వర్నీ రోడ్డులోని మాల సంఘం సభ్యులు సన్మానం చేశారు. సంఘ ప్రతినిధులు రాంచందర్ గైక్వాడ్, ముత్యాల మారుతి, దిగంబర్, సీమ గంగాధర్ రాజు, శివకుమార్, మోరే కమలాబాయి, నాందేవ్ అశోక్, రాజేందర్, శివానంద్, బాబురావు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలో ఆదివారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందన్ చేతుల మీదుగా 'ఖద్దరు అంగి' అనే ఫోక్ సాంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంఎస్‌ఆర్ దునియా ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ఈ సాంగ్‌ను రూపొందించగా, సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి హీరోగా నటించారు. ఈ సాంగ్ సోమవారం ఉదయం 8 గంటలకు యూట్యూబ్ చానల్ ఎంఎస్‌ఆర్ దునియాలో విడుదల అవుతుందని నిర్వాహకులు తెలిపారు. విజపాల్ రెడ్డి, రవికుమార్, వెన్నెల సతీష్, రమేష్, మహేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. పార్టీ నాయకులు గాసోద్దీన్, బాలరాజ్‌నాయక్, బలరాం, బుచ్చన్న, జగన్, శ్రీధర్, సంతోష్‌నాయక్, చంద్రగౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే హక్కులను సాధించవచ్చు



నిజామాబాద్ రూరల్: ఉద్యమాలతోనే హక్కులను సాదించవచ్చని సీపీఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు గంగుల నర్సయ్య ఇటీవల మరణించగా, ఆదివారం మండలంలోని మాధవనగర్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి, నర్సయ్యకు ఘన నివాళ్లు అర్పించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల సమస్యలపై చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో రైతు కూలీ సంఘం నాయకుడు నర్సయ్య క్రియాశీలకంగా పనిచేశారన్నారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు హోలీ కళ

రంగుల పండుగ హోలీని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని మార్కెట్లో ఆదివారం సందడి నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో హోలీ పండుగ సందర్భంగా రంగుల విక్రయాల కోసం ప్రత్యేకంగా దుకాణాలు ఏర్పాటు చేశారు. దుకాణాల్లో రంగులు, చిన్నపిల్లల కోసం విభిన్న రకాల స్ప్రేగన్‌లు సిద్ధంగా ఉంచారు. అలాగే చిన్నపిల్లలకు పండుగ సందర్భంగా అందించే చక్కెర బిల్లల దండల అమ్మకాలు జోరుగా సాగాయి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



నగరంలో రంగులను కొనుగోలు చేస్తున్న ప్రజలు



నేటి చిత్రం..



భగత్‌సింగ్ చౌరస్తాలో ధ్వంసమైన డివైడర్

డివైడర్‌కు మరమ్మతులు చేపట్టరూ!

నగరంలోని రాష్ట్రపతి రోడ్లోని భగత్సింగ్ చౌరస్తాలో రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారు. కానీ నాసిరకంగా నిర్మించడంతో డివైడర్లు ఇలా వాహనాలు ఢీకొనగానే ధ్వంసమైపోతున్నాయి. అధికారులు స్పందించి ధ్వంసమైన డివైడర్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఘనంగా సంబురాలు



ఆర్యనగర్‌లో..



మహాలక్ష్మీనగర్ కాలనీలో కామదహనం నిర్వహిస్తున్న కాలనీవాసులు

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో హోలీ పండుగ వేడుకలు సంబురంగా జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఆదివారం కాముని దహనం నిర్వహించారు. మరికొన్ని ప్రాంతాల్లో శనివారం కాముని దహనం నిర్వహించి, మరుసటి రోజు హోలీ పండుగను జరుపుకున్నారు.

ఉదయం నుంచే యువతీయువకులు, చిన్నారులు, మహిళలు రంగులు చల్లుకున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు డీజేలు, డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకున్నారు. ఆయా గ్రామాల్లో కామాదహనం చేపట్టిన అనంతరం ఆనవాయితీగా పలువురు యువకులు రాతి గుండ్లను ఎత్తుకున్నారు. అలాగే పలు గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహించారు.



సిరికొండ పోలీస్ స్టేషన్‌లో హోలీ వేడుకల్లో పోలీసు సిబ్బంది



కంజర్ గ్రామంలో..



జక్రాన్‌పల్లిలో..



నగరంలోని కోటగల్లీలో..



బర్దిపూర్ గ్రామంలో..



రావుట్ల గ్రామంలో..



చంద్రాయన్‌పల్లిలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



పడకల్‌లో..

రంగుల పండుగకు జాగ్రత్తలు తప్పనిసరి

నిజామాబాద్ రూరల్: హోలీ పండుగ రోజున ప్రజలు రంగులు చల్లుకోవడం, విందులు వినోదాలు చేసుకోవడం సాధారణమే. అలాగే ఈ పండుగ రోజున పలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రంగులు ఆడిన తరువాత యువకులు, చిన్నారులు స్నానం చేద్దామని గ్రామాల్లోని చెరువులు, కుంటలకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎక్కువ దృష్టిపెట్టాలని, చెరువులు, కుంటల వద్దకు వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపకుండా చూడాలన్నారు. హోలీ పండుగను దృష్టిలో పెట్టుకుని రంగులు విక్రయించే వారు కెమికల్స్ కలిపిన రంగులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈక్రమంలో ప్రజలు సహజంగా ఉన్న రంగులను వినియోగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

> **ప్రశాంతంగా జరుపుకోవాలి..**
>
> ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి. పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. ఏదేని అనుకోని సంఘటన జరిగితే దగ్గరల్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.
>
> –మహేశ్, ఎస్‌హెచ్‌వో, రూరల్ పోలీస్ స్టేషన్

రసవత్తరంగా కుస్తీ పోటీలు

రెంజల్(బోధన్): హోలీ పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. దూపల్లి, రెంజల్, సాటాపూర్ గ్రామాల్లో కుస్తీ పోటీలను నిర్వహించారు. పోటీలకు మహారాష్ట్ర నుండి మల్లయోధులు తరలి వచ్చారు. చివరీ కుస్తీపోటీల్లో మరాఠాలు తలపడి దూపల్లి గ్రామంలో చివరి కుస్తీపోటీలో వెండి కడియం కైవసం చేసుకున్నారు. వంద రూపాయల నుంచి ప్రారంభమైన పోటీలు చివరి కుస్తీకి రూ. వెయ్యిగా ప్రకటించారు. రెంజల్ ఎస్సై సాయన్న పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బోధన్‌లోని ఏకచక్రనగర్ కాలనీలో..



బోధన్‌టౌన్(బోధన్): హోలీ సందర్భంగా రెడ్డికా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఏక చక్రనగర్ కాలనీలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీల నిర్వహణలో రెడ్డికా సంఘం ప్రతినిధులు గుమ్ముల సాయిరెడ్డి, అశోక్ రెడ్డి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టలాదివారం



డిచ్‌పల్లి: మండలంలోని బర్దిపూర్ గ్రామం సీఎస్‌ఐ వెస్లీ చర్చిలో ఆదివారం సంఘకాపరి రెవరెండ్ దినకర్ ఆధ్వర్యంలో మట్టలాదివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులలో ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 1.45, 7.30, 10.30, ప్రేమలు (తెలుగు) - 4.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.25, 4.30 లైన్‌మన్ (తెలుగు) - 1.40, భీమా - 7.40, ప్రేమలు (తెలుగు) - 10.30
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.40, 10.40, లైన్‌మన్ - 7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 3.50, 10.15, ప్రేమలు (తెలుగు) - 7.00, సైతాన్ (హిందీ) - 12.50
స్క్రీన్-2	కుంగ్ ఫూ పాండా (ఇంగ్లీష్) - 5.10, 7.30, ప్రేమలు (తెలుగు) - 1.30 సైతాన్ (హిందీ) - 9.50
స్క్రీన్-3	లైన్‌మన్ (తెలుగు) - 7.10, 10.00, యమధీర (తెలుగు) - 1.10, యోధ (హిందీ) - 4.10
స్క్రీన్-4	గామి (తెలుగు) - 3.20 రజాకార్ (తెలుగు) - 12.05, 6.30, 9.45
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	నువ్వు నేను (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)

- సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకురాని వ్యాపారులు
- పోలీసులు అవగాహన కల్పిస్తున్నా పట్టించుకోని వైనం

కానరాని నిఘానేత్రాలు

ఇందల్వాయి: నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో నిఘా కరువయ్యింది. దీంతో నేరాలు జరిగిన ప్రతిసారీ నేరస్తులను గుర్తించడం, ఆదారాలు సేకరించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారుతుంది. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి మండలాలతో పాటు ఇతర మండల కేంద్రాల్లోనూ వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. పోలీసులు అవగాహన కల్పిస్తున్నా వారు బేఖాతరు చేయడంతో ఆయా మండలాల్లో నిఘా కరువవుతోంది.

ఇదీ పరిస్థితి..

2005 భద్రత చట్టం ప్రకారం రోజుకి వందకి మించి వినియోగదారులతో వ్యాపారం నిర్వహించే అన్ని వ్యాపార దుకాణాల్లో సదరు వ్యాపారులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇదే విషయంపై పోలీసులు చాలా అవగాహన సమావేశాల్లో కూడా వ్యాపారులకు సూచించారు. గత నెలలో ఇందల్వాయి టోల్‌ప్లాజాలో జరిగిన సమావేశంలో కూడా డిచ్‌పల్లి సీఐ మల్లేష్ ఇదే విషయం సూచించారు. రోజుకి కనీసం ఐదు వందల రూపాయల వ్యాపారం చేస్తున్న సరే 15 రోజుల వీడియో బ్యాకప్ సామర్థ్యం కలిగిన సీసీ కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయినా కూడా వ్యాపారులు పోలీసుల సూచనలను బేఖాతరు చేస్తున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే..

మండల కేంద్రాల్లో సీసీ కెమెరాలు లేక పలు ఏటీఎం కేంద్రాలపై పలుమార్లు దాడులు జరిగాయి.



ఇందల్వాయి మండల కేంద్రం

గతంలో ఇందల్వాయి మండల కేంద్రంలోని ఓ ఏటీఎంలో చోరి జరిగి సుమారు తొమ్మిది లక్షల నగదు అపహరణకు గురైంది. మండల కేంద్రాల నుంచే కాకుండా గ్రామాల నుంచి పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. నిందితులను పట్టుకోలేక చాలావరకు బాధితులకు న్యాయం జరగలేదు. రాత్రి వేళల్లో మండల కేంద్రాల గుండా అక్రమంగా ఇసుక, మొరం, కలప తరలిస్తున్నారు.

సీసీ కెమెరాలు ఉంటే ఈ తరహా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. దీంతోపాటు గ్రామాలతో పాటు మండల కేంద్రాల్లో అపరిచిత, అనుమానిత వ్యక్తులు, వాహనాల కదలికలను సులభంగా గుర్తించవచ్చు.

> **మరింత అవగాహన కల్పించాలి..**
>
> 
>
> మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కూడా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటుకు పోలీసులు కృషి చేయాలి. అందుకు స్థానిక వీడీసీ, గ్రామ పంచాయతీల సహకారం తీసుకోవాలి. సీసీ కెమెరాల ప్రయోజనాలపై విస్తృతంగా వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి.
>
> –పులి సాగర్, సామాజిక కార్యకర్త, ఎల్లారెడ్డిపల్లి

చర్యలు తీసుకుంటాం

వ్యాపారులు తమ దుకాణాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. లేదంటే చట్టరీత్య చర్యలు చేపడతాం. గ్రామాల్లో వీడీసీలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి. సీసీ కెమెరాలతో నిరంతర గస్తీ సాధ్యమవుతుంది. కాబట్టి నేరాల తీవ్రత తగ్గడమే కాకుండా, ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకోవడం సులభమవుతుంది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. –మల్లేశ్, సీఐ, డిచ్‌పల్లి

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	68,000	వెండి (కిలో)	78,400
22 క్యారెట్స్	62,715	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	08	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

అందుబాటులో చరిత్ర పుస్తకాలు

నిజామాబాద్ సిటీ: నగరంలో చరిత్ర గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని, చరిత్ర పుస్తకాలు అమ్మకానికి కూడా అందుబాటులో ఉన్నాయని ఇతిహాస సంకలన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ కోరారు. నగరంలో ఆదివారం ఇతిహాస సంకలన సమితి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందూరు ప్రజలందరూ వాస్తవ భారతీయ చరిత్రను తెలుసుకోవాలని, అందుకోసం జాతీయవాద దృష్టితో రాసిన వాస్తవ చరిత్ర పుస్తకాలను అందరూ తప్పకుండా చదవాలని కోరారు. సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ దాస్ మాట్లాడుతూ మన గత చరిత్రను తెలుసుకోకపోతే మన భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని, మన పూర్వీకులు చేసిన పొరపాట్లు, తప్పులు పునరావృతం కాకుండా సరైన మార్గంలో మనం నడవాలంటే చరిత్ర పుస్తకాలను కొని, చదవాలని కోరారు. చరిత్ర పుస్తకాలు కావలసినవారు, పుస్తకాలు గ్రంథాలయానికి ఇవ్వదలచిన వారు 9440450245, 9951939737 సంప్రదించాలని కోరారు. కమిటీ సభ్యులు యాదవరావు తదితరులు పాల్గొన్నారు.

